# నేనెరిగున్న మనిషి

ఇంతమంచి ఇంతమంచివాడని ఇన్ని విధాలుగా చెప్పిన మనిషితో పరిచయం చేసుకోలేకపోవటం చాలాతప్పేమో అనిపించింది కలివికట్టుతనానికి అతన్ని చెప్పి మరొకళ్లని చెప్పాలని అతన్ని గురించి అన్నారు చాలామంది అందులోనూ ఇంటి పక్కనే పెట్టుకొని కలుసుకోకపోవటం చాలా అన్యాయం అని మరీ మరీ చెప్పారు

"అసలు నీ లోపమంతా దాంట్లోనే వుంది నువ్వు మనుష్యులతో మాట్లాడవ్ అందర్నీ ఈసడింపుగా చూస్తావేం? అందుకే నీకు ఎవళ్లన్నా అపనమ్మకం బలిసిపోయి కోపదారిగా తయారవుతున్నావ్" అని తేల్చాడు సూర్యనారాయణ

నిజం చెప్తున్నాను వామనాచారిని మొదట చూసినప్పుడు నాకు ముందు కలిగిన భావం జాలి ఏమిటో నే నతన్ని కరుణించి సహించవలసిన వ్యక్తిలా కనిపించాడు

"మీతో మాట్లాడుదామని చాలాసార్లు అనుకున్నాను కాని ఏమిటో మీరు తప్పించుకుపోతారు" అన్నాడు

అందులోనూ కాలేజీలో చేరాక తెలిసింది, అతను నాకు సహాధ్యాయి కాబోతున్నాడని దాంతో అతన్ని గురించి బాగా తెలుసుకుందుకు అవకాశం చిక్కింది

రెండోసారి అతనితో మాట్లాడినప్పుడు నన్ను "మీరు" అనటం పోయింది "నువ్వు" అనటం సాగించాడు ఆ వేళ హఠాత్తుగా అడిగాడు

"నీకు మన క్లాసులో ఆడపిల్లల పేర్లు తెలుసునా?"

"తెలియదు" అంతలో పోనీలెమ్మని అతనే ఏకరువు పెట్టాడు? అతను చాలా కలివికట్టు మనిషి 'ఇన్నాళ్ళనుంచి ఈ క్లాసులో వున్నావ్ నీకు తెలియదంటే నేను నమ్మాలా? అందుకే నే అడుగుతున్నాను — ఏమిటి వాళ్ళ పేర్లు?" అన్నాడు మళ్ళీ

ఈ సంభాషణకి అంతం వుండదని నాకు తెలుసు కొన్నికొన్ని సంభాషణల్లో పడితే సూర్యుడు గతులు తప్పుతున్నా అర్థం కాకుండా పోతుంది

ఆనాటినుంచీ వామనాచారిని కొంచెం జాగ్రత్తగానే చూడటం సాగించాను అతని కళ్లు ఎప్పుడూ అలా అలా ఆడపిల్లల బెంచీలమీద తొంగిచూస్తున్న వేడి పిల్లల్లా గెంతుతూండేవి అదో దౌర్బల్యం కదా అని ఊరుకున్నాను.

కాని నా పరిస్థితి ప్రమాదంగా తయారయింది ఇల్లు దగ్గర ఏ నోట్సు పుస్తకానికి వచ్చినప్పుడో హఠాత్తుగా సంభాషణ మారేది నోరు జారకుండా నేను చేసే ప్రయత్నాలన్నీ వ్యర్థమయేవి మళ్ళీ నోరుని హద్దులోకి తెచ్చేటప్పటికి గంటలు గడిచేవి

క్రమంగా వామనాచారినిగురించి ఇంకా చింతవార్తలు వినిపించాయి కాలేజీ విడిచిపెట్టాక ఆడవాళ్ళ గది చుట్టూరా ఠికాపెట్టి నాలుగుసార్లు తిరుగుతాడట వాళ్లల్లో వాళ్లు ఏదేనా నవ్వుకొంటుంటే, తనూ కాస్త కాదా? ఔనా అన్నట్లు చిన్న చిరునవ్వుముఖం పరుస్తాడట ఇంకా ఇంకా

నాకు వామనాచారి పూర్తితత్వం బోధపడింది అతని జ్వరంలో నాలుగు రోజు

**వహా నల్సి**

ల్నుంచి కాస్తున్న జ్వరాన్ని కొంత కక్తతో ఉపశమింపజేద్దామని వెళ్లేటప్పటికి, జ్వరం కబుర్లయాక — గభుక్కున అడిగాడు ఏదో మరిచిపోయిన విషయం జ్ఞాపకం వచ్చినట్లు — "ఈ వేళ అమ్మాయిలు ఎవరెవరు వచ్చారు?"

సరిగా చూడలేదన్నాను ఫలానా వ్యక్తి వచ్చిందా అన్నాడు వచ్చింది అన్నాను ఇంతలో కాస్త మనశ్శాంతి వచ్చిందేమోనని నా ప్రయత్నాలన్నీ అతని జ్వరం పాలయ్యాయి

"ఏ చీర కట్టుకుంది?" అన్నాడు

* * *

వామనాచారి ఇంతమందికి ఎందుకింత ఆప్తుడయ్యాడో, కలివికట్టుతనానికి అవతారమూర్తి ఎలా అయ్యాడో బోధపడింది

ఇంట్లో ఎప్పుడూ పుస్తకం తెరిచినట్లు కనిపించేవాడు కాదు గదిలో కుర్చీమీద కూర్చుని కాళ్లు టేబిల్ కప్పగించి అలా ఇంటికప్పుకేసి చూస్తుండేవాడు అతని మెదడులో జరిగిపోతున్న సంభాషణలు, ఊహాచిత్రాలు అన్నింటికీ కథానాయకురాలు కాలేజీ అమ్మాయి ఈమె ఆమె అన్న వ్యత్యాసం లేదు అతని కంతా ఒకటే — కాలేజీ ఆడమనిషి — అంతా అతని మనోచిత్రాలకర్థం అతనికి ఇతరులెవ్వరన్నా వ్యంగ్యంగా మాట్లాడుతున్నారేమో నని తోచదు నవ్వుతున్నారేమో నన్న చింత లేదు అతనికీ, మిగతా ప్రపంచానికీ బ్రిడ్జి కాలేజీ అమ్మాయి

నన్ను మాత్రం అతను విడవలేదు నేనెందుకింత విముఖత చూపిస్తున్నానో అతనికి ఆలోచించేపాటి న్యాయం కూడా తోచలేదు

సూర్యనారాయణతో ఈ విషయం ఓసారి తీవ్రంగా మాట్లాడాను "నువ్వు చెప్పిన మనిషి చాలా కలివికట్టుమనిషి ఇదేమయ్యా, ఈ కట్లు తెంచుకుందామంటే విడవ్?"

సూర్యనారాయణ మరీ గమ్మత్తు విషయాలు చెప్పాడు సినిమాకు అందరికీ దారి సరళరేఖ అయితే, అతని సైకిలు అమ్మాయి హాస్టలుమీదుగా మాత్రమే వెళ్తుందట కాలేజీలో వరండా పడిన శ్రమకి, అమ్మాయిల హాస్టలు ముందు ఇంకా కొంత మాత్రమే మనశ్శాంతి ఇవ్వగలదట అలా నిలబడే రెండు గంటలు చీకటిపడి లైట్లు వెలిగేదాకా

చివరకి వామనాచారితో చెప్పాను

32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో., వారి
కుష్టు, బొల్లి, సుఖ రోగోది
చికిత్సలకు నేడే సంప్రదించండి.
నకలు మందులు చూసి మోసపోకుడు.
అన్నిభాషలలో కేట్లాగు ఉచితము.
హెడ్ ఆఫీసు: రెడ్డి అండ్ కో.,
గోపాలపురం.
(తూర్పుగోదావరి)
బ్రాంచీలు:- నెల్లూరు, బెజవాడ, రాజమండ్రి
సికింద్రాబాద్, విశాఖపట్నం, బరహంపురం
మొదలగు పట్టణములలో.

"ఏమిటండీ అసలు మీలో బాధ? ఎందుక స్తమానం ఆడపిల్లల గురించే మాట్లాడుతారు? మీరు నన్ను తప్పుగా అర్థం చేసుకోవద్దు మేమూ మాట్లాడుతాం వాళ్ళని గురించి కాని ఇరవై నాలుగు గంటలూనా? ఎవర్నైనా ప్రేమిస్తున్నారా?"

వామనాచారి కంగారుపడ్డాడు–"నువ్వు పొరపాటుపడ్డావు" అన్నాడు. "నేను నీతో కనక ఈ విషయాలన్నీ మాట్లాడుతున్నాను కాని ఇంకెవళ్ళతోనూ ఈ విషయాలు మాట్లాడను అదేనా నువ్వు నాకు అప్రతిష్ఠ కనక నువ్వే చెప్పు నే చెప్పడేనా క్లాసులో అల్లరి చెయ్యటం చూశావా? నా కలాంటి దురుద్దేశాలున్నాయా? నాకు కేవలం మన కాలేజీ అమ్మాయిలంటే సోదర ప్రేమ. అంతా నాకు అక్క చెల్లెళ్లు. హృదయం పవిత్రంగా వుండాలి కాని స్త్రీగురించి మాట్లాడితేనేం పురుషుణ్ణి గురించయితేనేం? ఇంతకీ ఈ వేళ మన ఆడపిల్ల లెందరికో తెలుసా"

వామనాచారి తలకి పట్టిన వెర్రిలో అగ్నిపర్వతంమీద నిలబడ్డాడని నాకు పూర్తిగా నమ్మకం కుదిరింది ఇంక అతన్ని మార్చటం బ్రహ్మతరం కాదని నాకు చాలా జాలేసింది

* * *

ఒకసారి ఏదో చందాల విషయంలో మరో విద్యార్థితో కలిసి ఆడపిల్లల హాస్టలుకి వెళ్లాల్సొచ్చింది నా కసలు ఎన్నాళ్ళనుంచో ఆతురతగా వుంది— వీళ్ళెలా మాట్లాడుతారు? గౌరవంగా మాట్లాడుతారా? వీళ్ళ ఆలోచనలస్థాయి ఏమిటి? వచ్చిన అవకాశం పాడుచేసుకోవటం మంచిదిగా తోచలేదు

కుర్చీల్లో కూలబడ్డాం మావాడు నిమిష నిమిషం జేబురుమాలుతో ముఖం తుడుస్తున్నాడు నాకూ లోపల ఖంగారుగానే వుంది ఏమైనా మాట్లాడే బాధ్యత అంతా వాడిమీదే వదిలేశాను కనక కొస్త ధైర్యంగానే కూర్చున్నాను

"ఏమండి" అని మా వాడు కొస్త చిరునవ్వుగా అనటంతో ప్రారంభమయింది సంభాషణ టైము నాలుగున్నర

సమాధానం, "ఏమండీ," అంటే వచ్చేరా అని అర్థం

రెండో ఘట్టం "ఎలా చదువుతున్నారు?"

"ఎదో ఓ మోస్తరుగా మీరు?"

"ఏమిటోనండీ ఏమీ అర్థం కావటం లేదండీ క్లాసుకి రావటానికి, ఇంటిదగ్గర నిద్రోడానికే సరిపోతోందండీ టైముంటానే?

సంభాషణలు దొర్లాయి టైముతో పాటూ కాలేజీ మేస్టర్ల గురించీ, సినిమాల గురించీ అన్నింటి గురించీ మహాఆశ్చర్యం మేమిటంటే, నాతో ప్రతీ విషయ్య గంటలు గంటలు వ్యతిరేకించి మాట్లాడే మా వాడు వాళ్లు చెప్పింది ప్రతీదీ బలపరచి "ఔను" చెయ్యటం

"నర్గీస్ బాగా నటిస్తుంది" అని వాళ్లంటే,

"ఔను చాలా బాగా నటిస్తుంది"

మా వాడు

"సురయా అంతకన్న బాగా నటిస్తుంది"

"ఔనౌను నిజంగానే అంతకన్న చాలా బాగా నటిస్తుంది"

"వస్తున్న సినిమాల్లో సంగీతం బావుటోంది"

"ఔను అన్ని సినిమాల్లో సంగీతం బాగా అద్భుతంగా వుంటోంది"

"కాని అన్నీ వట్టి చెత్త"

"కేవలం చెత్తేననుకోండి"

ముక్కు పట్టుకు ఎలాపడితే అలా నడిపించే శక్తి వాళ్లలో ఉందేమో మన కనవసరం కాని, వ్యక్తిత్వం, ఆత్మగౌరవం, అభిమానం గురించి గంటల కొద్ది లెక్చర్లు కొట్టే మా వాడు వాడి వేదాంతాన్నంతా వదిలి వాళ్లన్నదాన్నల్లా అలా సంతోషంతో ఎగిరి కేరింతాలు కొడుతూ బలపరిచే ఈ దౌర్బల్యం, అంత ఖర్మం బట్టిందో నాకు అర్థం కాలేదు టైము ఆరున్నర

కొంతసేపు వాడినీ వీడినీ తిట్టపొయటం అయింది ఇంతకీ నేను పెట్టుకున్న ఆశ లేవీ పూర్తి కాలేదు ఏ విషయమైనా సీరియస్‌గా మాట్లాడుతారేమో నన్న ఆశ పోయింది ఏదో పిచ్చపాటి, నవ్వులూ, గోలా కూ వీళ్లు జీవితంలో దేన్ని సీరియస్‌గా తీసుకొంటారో అర్థం కాలేదు నాకు ఈ తిట్ల పొగంలోనే వచ్చాడు మా వామనాచారి

ఇందాకటి నుంచీ అతన్ని కనిపెడుతూనే వున్నాను గేటు అవతల ఇటూ అటూ తిరుగుతున్నాడు కాళ్లెత్తి పైకి చూస్తున్నాడు ముక్క ముక్క–ఎవరు లోపల మాట్లాడుతూన్న అదృష్టవంతులని నాకు గుండెలు జారేయి ఇంటికెళ్లేక ఈ నాటి నాటకం అంతా అతనికి వప్పచెప్పాలిరా దేవుడా అని లేకపోతే నాకింక నిద్ర పోయే యోగం వుండదు

ఇంతలో ఒకామె అన్నది "ఆ వామనాచారి వున్నాడేం మా ప్రాణం తీసేస్తున్నాడు షికారు పోతే వనకనే తాను అలా చూడండి చీకటి పడేదాకా అలా తిరుగుతూనే వుంటాడు ఏమిటీ అతని వుద్దేశం?"




కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహముచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితం జి వి రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి

"ఏవిటో మరి అతని వుదేశం లోకరీ తాకేమిటండీ" మా వాడు

"మొన్న కాలేజీనుంచి వస్తూ పుస్తకాలు పోయించాను" ఫకాలుమంది మరొకామె

ఇంకో ఆమె అన్నది "గొడ్డు మాపులూ కాదూ పశువులాగ ఎలా చూస్తాడో"

"ఇతనింటి పక్కనే అతనిల్లు" అన్నాడు మా వాడు నన్ను చూపిస్తూ

"బాగా చివాట్లు పెట్టగాదూ?" అందామె తన బాధ్యత నాకు వప్పగిస్తూ మరో చిత్రం కనిపెట్టాను మా వాడు నేను వాళ్ళతో మాట్లాడే అవకాశాన్ని సంపాదించేస్తానేమోనని భయపడుతున్నట్లు, వాళ్ళనోటమ్మట మాట జారిపడకుండానే సమాధానమిచ్చేస్తున్నాడు టైము ఏడున్నర!

నాకు ఆకలి దహించుకు పోతోంది ఈ కేషన్ మెరుకులు తింటూ ఇలా గంటలు గంటలు నాకు మతి పోతోంది మా వాడు అన్నాడు

"ఇంక పొద్దు పోయింది వెళ్ళొస్తాం" నాపై ప్రాణాలు పైకి పోయినాయి అసలు వచ్చిన పని కాలేదు నా జేబులో చందా పుస్తకాలు తీశాను దీనిమాటేమి చేశావని

"మీరంతా తప్పకుండా విరాళాలివ్వాలి పూర్తిసహకారం కోరుతున్నాం" అంటూ రెండు పుస్తకాలు వాళ్ళకిచ్చాడు దీనికి ఇంతకీ వచ్చిన పనికి పట్టింది నాలుగు నిమిషాలు

మా వాడు వస్తూ వస్తూ అన్నాడు "మళ్ళీ ఎప్పుడైనా వస్తాను లెండి"

వాళ్లు రమ్మనందే! అతని వెనకాలే బయలుదేరాను టైము ఎనిమిది

నా ప్రశ్న మాత్రం ప్రశ్నగానే వుండిపోయింది

దారిలో మా వాడితో సంభాషణ మొదలుపెట్టా "మనం వెళ్ళినపనేమిటి! ఈ వాగుడంతా ఏమిటి నవ్వు? నాతో సినిమాలగురించి వాండీవన్నీ వట్టి చెత్త అన్నవాడివి, సురయ, నర్గీస్‌ల బాధాలన్నింటికీ ఊం కొట్టడమేమిటన్నాను

"ఒరేయ్" అన్నాడు "నీకు తెలియని విషయాల గురించి నువ్వు నోరు మూసుకో ఆడపిల్లల్లో ఎలా మాట్లాడాలో ఏమి మాట్లాడితే బాగుంటుందో నాకు తెల్సు వాళ్ళతో పొద్దు గడపాలంటే వాళ్ళు చెప్పిన దానికంతా ఒప్పుకోవాలి వేటినీ కాదనకూడదు" అన్నాడు నేనన్నాను "నువ్వు పొరపాటు పడుతున్నావు మన దేశంలో కాలేజీల్లో చదువుతున్న ఆడపిల్ల లెంతమందికి? దేశంలో చదువురాని ఆడవాళ్ళని ఎల్లా చూస్తారు? నీతి అంటే, నియమం అంటే ఏమిటి! వీళ్ళు ఈ నాటి ప్రపంచం నుంచి నేర్చుకుంటున్న పాఠాలేమిటి? వీళ్ళు కేవలం గాలి మేడల్లో నివసిస్తున్నారా? చుట్టూ ప్రపంచం గురించి తెలుసా? అంత చెత్త మాట్లాడినా గంటసేపయినా వాళ్ళకుంటే కొద్ది అవకాశంలో ఎంతో మందికి ఈ రోజు లభించని తమకిమాత్రమే లభించిన ఈ అవకాశాన్ని వినియోగించుకో రాదూ? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం దొరుకుతుందనుకున్నా పోనీ వాళ్ళు ఆలోచించరు అది వాళ్ళలోటు అంతే కాదు తప్పంతా వాళ్ళది కాదు గంటలు గంటలు అలా లెక్చర్లు దంచే మీరంతా చెత్తవాగుతూ, వాగుతూంటే తల వూగిస్తూ కూచోపోతే వాళ్ళ ఖాళీ బుర్రలికి కొద్ది ఆలోచన లివ్వరాదూ? నీ వాదనలన్నీ నా దగ్గరా? అక్కడకుపోయి చేసేవన్నీ వెర్రి అర్థంలేని సంభాషణలా?" నాకు ఆవేశం ఆగలేదు "నీలాంటి వాళ్ళే నిజంగా ఈ అసహన వాతావరణానికంతకీ కారణం"

మా వాడు నన్ను పంధొమ్మిది వందల పధ్నాలుగు పద్దెనిమిది మనిషి వన్నాడు నేను కాగాన్ని పట్టి నడుచుకోవటం లేదన్నాడు అసలు నాకు "స్త్రీ" అంటే అర్థం తెలీదన్నాడు

ఇంతకీ వామనాచారి అంటే ఇదన్న మాట వీళ్ళ అభిప్రాయం ఎంత మేలయిందో చూశావా ఈ వేళ" అన్నాడు మా వాడు వాడి కళ్లల్లో సంతృప్తి మెరసింది

దారిపొడుగునా నా ఆలోచనలన్నీ వామనాచారిమీద వున్నాయి ఇంత నీచంగా అతన్ని గురించి అనేటంత పరిస్థితికి దిగజారేడా? పుస్తకాలు పోయిస్తే జీవితం ధన్యం అయినట్లు భావించాడేమో!

ఇల్లు దగ్గర పడుతూంటే వామనాచారి ఇంట్లోంచి వకవకలు వినిపిస్తున్నాయి అరడజనుమంది చేరినట్లున్నారు కాళ్లు అప్రయత్నంగా వాళ్ళ దగ్గరకు ఈడ్చుకుపోయాయి గది గుమ్మంముందు నిలబడి లోపలికి చూశాను ఎవరూ నావైపు చూసేటంత తీరుబడిలేకుండా వున్నారు

వామనాచారి ఏదో చదువుతున్నాడు

"నీకోసం ఈ నాగుండెల్లో బాధ నిద్రరాని ఈ వెన్నెల రాత్రులు ఆహా! ప్రాణప్రియా నీకోసం కంటున్న ఈ కలలు ఎప్పటికి నిజమవుతాయో గదా!

గొల్లుమన్నారంతనూ బావుందంటే బావుందన్నారు "వామనాచారి బలే కవిత్వం రాస్తాడునోయ్" అన్నాడొకతను

వామనాచారి మళ్ళీ చదువుతున్నాడు

"ఈ సంఘం గుడ్డిది ఈ ప్రపంచం కేవలం మోసం నువ్వూ నేనూ, నీలి మేఘాల ఆకాశం చంద్రుడు, నక్షత్రం రెండు పద్యాలు నీ ఆజ్ఞకోసం ఈ దాసుడు ఎదురు చూస్తున్నాడు నువ్వు ఒక్కసారి నవ్వి ఒక్కసారి చిన్న మాట మాట్లాడితే ఈ విరహాగ్ని చల్లార్చి నీ పాదసేవకుణ్ణి చేసుకో మాటలతో ఏం ప్రయోజనం నీవులేందే జీవించలేను"

అందరూ చప్పట్లు చరిచారు "చివరికి సంతకం పెట్టావా!" అన్నాడొకడు

'వుట్టి 'ప్రియుడు అని వూరుకున్నాను

"ఎప్పుడు పోస్టుచేసావ్?" అన్నాడు మరొకడు



# జగద్విఖ్యాతి గాంచిన
# జాండ్రపేట చూర్ణము

(రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు)

గ్యారంటు! వాడిచూడండి !!

నంజు పాండువ గుల్మ హృద్రోగములు ఉన్మాదములు, రక్తప్రదరము శ్వేత ప్రదరములు, మొదలగు సర్వవ్యాధులను నివారించుటలో పాశుపతాస్త్రము వంటిది

1 పొట్లము వాడిన పదిహేను రోజులకే గుణము నిచ్చును

15 రోజులకు సరిపడే పొట్లము 1 కిరు 5-0-0

వైద్యశేఖర గుత్తి నాగయ్య

రిజిస్టర్డు ఫిజిషియన్

శ్రీ వెంకటేశ్వరాయుర్వేదాలయము,

జాండ్రపేట

(వయా) చీరాల, గుంటూరుజిల్లా

"ఇప్పుడే" అన్నాడు వామనాచారి

"సంతకంకూడా పెట్టేయ్" అన్నాడింకో అతను"

"ప్రిన్సిపాల్‌తో చెప్తే " అన్నాడు కళ్ళల్లో భయం మెరుస్తో!

"ఇంతేనా నీ ప్రేమ?"

"తమాషాకోయ్ ఇదంతానూ" గది ఎద్దలయింది వామనాచారి నవ్వుతో లోపలికి వెళ్లాను ఎవరూ మాట్లాడలేదు వామనాచారి ఉత్తరాన్ని మెల్లెంగా పుస్తకంలోకి తోశాడు అంతా నెమ్మదిగా జారుకున్నారు ఆచారి గదిలో ఒదిగిల బడ్డాడు

"నీదంతా సోదరీ ప్రేమ అన్నావ్ ఇలా దిగిందేం?" అన్నాను

"ఏలా?" అన్నాడు తెల్లబోయి "ఓ అదా! అవే, అదేదో కథ రాస్తున్నానులే! అయినా అది నాకేం నచ్చలేదు. చింపేస్తున్నా" కాగితం ముక్కముక్కలయింది

"అయితే నేను ప్రేమించకూడదా?" అన్నాడు కొంచెం ఈర్ష్యగా నేను సమాధానం చెప్పలేదు "బాగానే వుంది కాని, సంతకం పెట్టడానికైనా ధైర్యం లేనివాడివి, వుత్తరం ఎందుకు వ్రాయడం?" అన్నాను

"మీతో చెప్పాల్సిన అవసరం లే" దన్నాడు నవ్వు, మాటగా మారటంలోనే ఆచారికీ నాకూ మధ్య అగాధం ఏర్పొచ్చింది నాకు

కోపంగానే అన్నాను "వామనాచారిగారూ! మీకు ప్రపంచజ్ఞానం ఏమాత్రంలేని వాళ్ళల్లా కనిపిస్తున్నారు మిమ్మల్ని వాళ్లు 'గొర్రు' అంటున్నారు తెలుసా? ఎందుకలా చూస్తారు నాకేసి? మీకు ఎదుటివాళ్ళ మనోభావాలు కనిపెట్టలేని వారు ధైర్యంలేని అభిప్రాయాలు లేవు జీవితం అంటే పోస్టు చెయ్యలేని కవరు అనుకుంటే, సంతకం లేని ఉత్తరాలనుకుంటే మీరెంతదూరం వెళ్ళగలరో నే నర్థం చేసుకోగలను మీ సోదరీ ప్రేమ చివరికి ఈ వెర్రి తలలేసింది చివరకి ఏమయ్యిందో తెలుసా మీచూపులు గొడ్డుచూపులున్నూ, మీరు పశువున్నూ అయ్యారు" ఏడిపించాలని మరింత గట్టిగా అన్నాను "ఇది మన క్లాసు ఆడపిల్లల అభిప్రాయం తమర్ని గురించి"

అతనలా నోరు వెళ్లబెట్టి కుర్చీలో కూలిపోయాడు

వామనాచారిలో బ్రహ్మాండమైన మార్పు వచ్చిందనుకుంటే చాలా పొరపాటు ఇది జరిగిన కొన్నాళ్లలోనే అతనికి క్రొత్త స్నేహితులు దొరికేరు ఎవరని చూదునూ, ఇదివరకు ఇలానే ఏదో ఘర్షణలో ఆడపిల్లల్తో దెబ్బలాటలు పెట్టుకున్న అసంతృప్త జీవాలన్నీ వామనాచారి వాళ్ళలాగే గళ్ళరుమాళ్లు కొలగుచుట్టూ కడుతున్నాడు తమాషా ఈలలన్నీ అలవాటు పడ్డాయి వాళ్ళంతా తమ కసితీర్చుకుందుకు వామనాచారిని వాళ్ళ చేతుల్లో తోలుబొమ్మను చేసుకున్నారు వామనాచారిలో వెర్రిధైర్యం వచ్చింది వెకిలి వెకిలి మాటలు మాట్లాడటం, కన్నుగీటటం, కొద్దివారాల్లో పాత వామనాచారి కాదుఅతను

కథలుమాత్రం చెప్పుకునేవారు అతన్ని చెప్పుదెబ్బకొట్టిందో అమ్మాయి అని ఇంకా ఇలాంటివి నాకుమాత్రం నమ్మకం లేదు కొందరు అమ్మాయిలు చూసీ చూడనట్లు పోతారు కొందరు లోపల తిట్టుకుంటారు కొందరు కొంతదూరం పోయినా భయపడి వెనక్కి తిరుగుతారు ఓటమిమాత్రం ధైర్యం ఏమాత్రం లేని అనేకమంది కాలేజీ అబలలదే జీవితం వాళ్ళకి నేర్పే పాఠాలేమీ లేవు వాళ్లు నేర్చుకోరు కనక. నేర్చుకుందుకు ప్రయత్నించరు కనక కృత్రిమ ఆనందాల్లో జీవితాన్ని చవిచూడబోయి, నిరాశ పొందిన, అంతా జీవికయని ఆ ఎండమావుల్లోనే నీళ్లు తాగుతారు కనక

వామనాచారి నాచేతుల్లోంచి జారిపోయాడు చివరకు నాలో మిగిలింది జాలి అతనికి ఆత్మసంతృప్తి వుందా? నేను నమ్మను ఆ వేదన, బాధ, తీరని తపన

అతనికి ఇప్పటికీ అర్థంకాని ప్రశ్న: "ఇంత నేను ప్రయత్నంచేసినా, ఒక్కమ్మాయి నావెంట బడదేం"

అతనికి వొక్కటే సమాధానం "జీవితం విలువ నీ వనుకొన్నంత తేలిక కాదు నువ్వు జీవితాన్ని వెక్కిరించబోయావు స్త్రీ అంటే నీదృష్టిలో ఏదో ఆటబొమ్మ నీస్వార్థం సరళం కాకపోబట్టి నీకు దేనికీ ధైర్యంలేక పోయింది సత్యానికీ, నీహృదయదౌర్బల్యానికీ జరిగిన యుద్ధంలో పాఠం నువ్వు నేర్చుకోలేదు జారిపోయావ్ ఇంకా జారిపోతావ్ స్త్రీ కాని పురుషుడు కాని ఎప్పుడైనా కాళ్లు జారతారు జారతారు మనుష్యులు కాబట్టి కూడగట్టుకోరూ? యవ్వనాన్నీ, జీవితాన్నీ వేరువేరుగా బలిపెడితే చివరకి మిగిలేది అసంతృప్తి అదే నీఓటమికి కారణం "

అతను పరీక్షు పాసయాడో లేదో నాకు తేలీదు నా కవసరంకూడా జీవితపు పరీక్షలోమాత్రం అతను ఎప్పటికీ పాసుకాడని, ఈనాడు కాలేజీల్లో చదువుతున్న వాళ్ళల్లో వేలకొద్దీ అబ్బాయిల సాక్షిగా, జీవితం అంటే ఎప్పుడూ ఆలోచించటానికేనా టైములేక బాధపడుతున్న ఆడపిల్లలసాక్షిగానూ చెప్పగలను. ★

ప్రకటన

తెలుగు పాఠకలోకానికి

మహా పురామన్ 'యువవాణి'

నుంచి విరమించుకున్నట్లు తెలియజేస్తూ 'ధనస్సు' అనే మాసపత్రికను ఫిబ్రవరి 1 వ తేదీనుంచి ప్రచురించదలచుకొన్నట్లు విన్నవించుకుంటున్నాను

ధనస్సు ¼ క్రౌన్ సైజులో పుస్తకరూపమున వెలువడుతుంది ముద్దులొలికే ముఖచిత్రంతోను కొత్త స్టీల్సుతోను, ఆర్టు ప్లేట్లతోను చూడ ముచ్చటగా ఉంటుంది 48 పేజీలలో నిశాచరుని డైరీ, స్వరప్రసంగము, భూప్రదక్షిణం, తబలాతరంగిణి, సిగరెట్ పఫ్ పైన, ఇంకా సినిమా వార్తలు వ్యాఖ్యలు, విమర్శలు, సమీక్షలతో విజ్ఞానవినోదాలు నివ్వగలదు

ప్రారంభ సంచిక ఫిబ్రవరి 1 న వెలువడుతుంది విడిప్రతి 10 అణాలు సాలుచందా 7-8-0 ఏజంట్లు ఆర్డరుతో సొమ్ము పంపాలి వివరములకు

ధనస్సు కార్యాలయము,

మద్రాసు 17

ధాతువర్ధని

శుక్లనష్టమునకు ప్రశస్తమైనది కాళ్లనొప్పులు బలహీనత గుండెదడ మేహాములు నిక్కాక అతిమూత్రం మొ॥ ఖండించి ఇంద్రియమును వృద్ధిపరచి అధిక సంభోగశక్తినిచ్చును సీసా రు 4-12 వీ పి రు 0-14-0

వైద్య దూబగుంట సుబ్రహ్మణ్యం

ఇండియన్ మెడిసన్ హౌస్

బకింగ్ హాంపేట - విజయవాడ 2

(లక్ష్మీ టాకీసు వద్ద)